డే కేర్ సెంటర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు

కార్పొరేషన్, జూలై 30: నగరంలోని జడ్పీ క్వార్టర్స్‌లోని డే కేర్ సెంటర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తానని మేయర్ వై సునీల్‌రావు అన్నారు. మంగళవారం సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షు డు సముద్రాల జనార్ధన్‌రావు మేయర్‌ను క్యాంపు కార్యాలయం లో కలిసి డేకేర్‌లో సదుపాయాలు కల్పించాలని విన్నవించగా తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు. డే కేర్ సెంటర్ సభ్యులు రామకృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, రాజకొమురయ్య, ఆనంద్ ఉన్నారు.

స్వధార్ హోం సందర్శన

కలెక్టరేట్, జూలై 30: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేశ్ నగరంలోని స్వధార్ హోంను మంగళవారం సందర్శించారు. స్వధార్ హోంలో ఉన్న వారితో ముచ్చటించారు. వారి సాధక బాధకాలను తెలుసుకున్నారు. యుక్త వయస్సులో తాత్కాలిక ఆకర్షణకులోనై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఉద్బోధించారు. ఉన్నత చదువులు చదివి బంగారు భవితకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేశ్, స్వధార్ హోం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్స్ అయిన భోగ రమేష్ తండ్రికొండయ్య, భోగ రామమ్మ భర్త కొండయ్య మరియు భోగ రమాదేవి భర్త అంజయ్య లు ప్రతివాదులూగ నక్క సంధ్య భర్త అశోక్ వాదిగా ఇరువురు మధ్య సివిల్ దావా గౌరవ మూడవ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు గారి వద్ద పెండింగ్‌లో ఉన్నది అట్టి సివిల్ దావా నంబరు OS/344/2024. ఇట్టి దావాలోని షెడ్యూల్ ఇంటి నెంబర్ 5-47 మరియు ఖాళీ స్థలం విస్తీర్ణం: 221 చ॥గ॥ లేదా 185.64 చ॥మీ॥ దానికి గల హద్దులు: తూర్పు: ఇతరుల ఇళ్ళు మరియు ఖాళీ స్థలం, పడమర: 14ఫీట్ల వెడల్పు గల గోడ, ఉత్తరం:బి.వెంకటయ్య గారి ఇళ్ళు, దక్షిణం: బి. వెంకటయ్య గారి ఇళ్ళు, ఇట్టి హద్దులు గల ఇండ్లు మరియు భూమి పైన తెలిపిన నక్క సంధ్య భర్త అశోక్ ఇతరులకు అమ్మడానికి ప్రయత్నం చేసేందని మా క్లయింట్ అయిన భోగ రమేష్ తండ్రి కొండయ్య , భోగ రామమ్మ భర్త కొండయ్య మరియు భోగ రమాదేవి భర్త అంజయ్య లకు తెలిసినది. కావున ఇట్టి హద్దులు గల ఇండ్లు మరియు భూమి ఎవరూ అమ్మరాదు మరియు ఎవరూ కొనరాదు, ఒకవేళ అమ్మినచో, కొన్నచో చట్టరీత్యా తీసుకునే చర్యలకు బాధ్యులు కాగలరు.

తేది: 30-07-2024 స్థలం: కరీంనగర్

Sd/- V.RAGHURAMAN
VEMULA SANDEEP
Advocates, Karimnagar.

CHANGE OF NAME

★I, MOHAMMED RAHMAN, R/o. H.No. 5-44, Vill: Buggaram, Mandal: Buggaram, Dist: Jagityal, TS. Changed My Name to MAHAMMAD ABDUL RAHAMAN, S/o. Mohammad Rasul.
NT-331214

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

VSR DEGREE COLLEGE (Co-Education)
C/o. KITS Singapur (V) Huzurabad (M) Karimnagar (Dist)
T.S. Affillated at Shathavahana University Karimnagar Telangana State

WANTED

Wanted Qualified and Experienced Faculty Members of the following Subjects in **V.S.R. Degree College,** c/o KITS Campus, Singapur, Huzurabad, Karimnagar Dist. for Teaching Under Graduate Students (E.M). Submit your RESUME physically and sent soft copy to the College Email: vsrdc7139@gmail.com.
College Contact number : 6281257967, 9963417874
Walk-in interview: For Teaching & Non Teaching 2024-25 for the following subjects English, Telugu, Computer science, Interview Date: 5th August 2024 Timing: 10:00 am to 3:00 pm
Sd/-Principal

టోకెన్ సమ్మెకు బల్దియా కార్మికులు సిద్ధం

- పారిశుధ్య వాహనాల మరమ్మతులో నిర్లక్ష్యంపై ఆగ్రహం
- నగర కమిషనర్‌కు నోటీసులు

కమిషనర్‌కు సమ్మె నోటీసు అందిస్తున్న మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు

కార్పొరేషన్, జూలై 30: కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య వాహనాలను మరమ్మతులో నిర్లక్ష్యం చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మున్సిపల్ కార్మికులు టోకెన్ సమ్మెకు సిద్ధమ య్యారు. ఆగస్టు 8 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు మంగళవారం నగర కమిషనర్ ప్రపుల్ దేశాయ్‌కు నోటీసులను బీఆర్‌టీయూ, సీఐటీ యూ సంఘ నాయకులు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బల్దియాలో పనిచేస్తున్న కార్మికుల సంఘాలు బీఆర్‌టీయూ (కరీంనగర్ మున్సిపల్ కాంట్రక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్), సీఐటీయూ (తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్)జేఏసీగా ఏర్పడి సమ్మె నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. చెత్త సేకరణ చేస్తున్న వాహనాలు ట్రాక్టర్లు. స్వచ్ఛ ఆటోలు, స్వీపింగ్ వాహనాలు, డంపర్ ప్లేసర్ వ్యాన్, ట్రాక్టర్లకు రెండేండ్లుగా మరమ్మతు చేయడం లేదని పేర్కొన్నారు. చెడిపోయిన వాహనాలను నడిపేందుకు డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు మాత్రం ఈ సమస్యను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే స్పందించాలని అన్ని వాహనాలను బంద్ చేసి టోకెన్ సమ్మెలోకి వెళ్తామని తేల్చి చెప్పారు. పారిశుధ్య కార్మికులకు వా న కాలంలో ఇవ్వాల్సిన రెయిన్ కోట్లు మూ డేండ్లుగా ఇవ్వడం లేదన్నారు. వర్షంలో నానుతూ రోగాల బారిన పడుతున్న కార్మికులను ఆదుకోవాలని, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు వయస్సుతో నిమిత్తం లేకుండా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 8 నుంచి పారిశుధ్యం, వాటర్ వర్క్స్, హరితహారం విభాగాల్లో పనిచేసే వారందరూ సమ్మెలో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, జనగాం రాజమల్లు , జనగం రాజమల్లు, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ బీఆర్‌టీయూ అధ్యక్షుడు పొన్నం లింగయ్య, నగర అధ్యక్షులు గడ్డం సంపత్, నాయకులు రవీందర్, మాతంగి లక్ష్మణ్, దాసరి రాజమల్లయ్య, రవి, మల్లేశం, సుంకరి లక్ష్మణ్ పాల్గొన్నారు.

'జ్యోతిష్మతి'లో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

తిమ్మాపూర్ రూరల్, జూలై 30 : మండలంలోని జోతిష్మతి కళాశాలలో మిషన్ లెర్నింగ్ కంప్యూటర్ విజన్‌లో శాప్ –ఏబీఏపీపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఎక్సలెన్స్ ఇన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. శాప్ ల్యాబ్స్ ఇండియా, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా కోడ్ ఉన్నతి కార్యక్రమం కింద ఎడ్యునెట్ ఫౌండేషన్ జిట్స్‌కు సంబంధించి అన్ని విభాగాలకు చెందిన 32 మంది అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్నారు. అధ్యాపకులు తమ బోధనా పద్ధతుల్లో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను పొందుపరిచేందుకు ఈ వర్క్‌షాప్ ఉపయోగపడనుంది. ఈ వర్క్‌షాప్‌ని ఎంఎల్ ఏఐ సబ్జెక్ట్ మాస్టర్ నిపుణుడు పవన్‌సాయి కుండం, ఎడ్యునెట్ ఫౌండేషన్, బెంగళూరులోని మాస్టర్ ట్రైనర్ సుమిత్, సునీల్ సార్తాలే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జువ్వాడి సాగర్ రావు, సెక్రటరీ జే సుమితాసాయి, ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ రావు, డీన్ పీకే వైశాలి, సీఎస్ఈ హెచ్ వోడీ ఆర్ జగదీశన్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : సీఐ

మానకొండూర్, జూలై 30: అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మానకొండూర్ సీఐ సదన్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల అనమతులను పరిశీలించారు. సాండ్‌ట్యాక్స్ అనుమతి ఉంటేనే ఇసుక రవాణా చేయాలని పేర్కొన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రైవర్లు లైసెన్స్, పూర్తి డాక్యుమెంట్‌లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోండి

రామడుగు, జూలై 30 : పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నార్త్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ అశోక్‌కుమార్ సూచించారు. రామడుగు మండలం గోపాల్‌రావుపేట జీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పలు సూచనలిచ్చారు. కాగా, గోపాల్‌రావుపేటకు చెందిన ఖాతాదారుడు కల్లెం పురుషోత్తం ప్రమాదవశాత్తు మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా రూ.5 లక్షల బీమా చెక్కును అందించారు. ఇక్కడ మెయిల్ ఓవర్సీస్ మల్లేశం, శేఖర్, కార్యదర్శి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఎడవెల్లి కరుణశ్రీ పాపిరెడ్డి, స్థానిక బీపీఎం దాసరి అజయ్, ఏబీపీఎం శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ ఉండాలి

శాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్

కొత్తపల్లి, జూలై 30 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులను ఆకట్టుకునేలా వాల్ పెయింటింగ్స్ ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని చింతకుంట శాంతినగర్ ప్రైమరీ స్కూల్ ఆవరణలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాల్ పెయింటింగ్స్‌ను తిలకించి చాలా చక్కగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారిన సిలబస్ దృష్ట్యా ఆటపాటలు, టీచింగ్, లెర్నింగ్ కాన్సెప్ట్‌తో వాల్ పెయింటింగ్స్ వేయించాలని పేర్కొన్నారు. దీనిపై మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

మారథాన్ పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్ రన్నర్స్ అండ్ సైక్లిస్ట్ అసోసియేషన్, జిల్లా యంత్రాంగం సహకారంతో సెప్టెంబర్ 22న అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న కరీంనగర్ మారథాన్‌కు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కార్యాలయంలో ఆవిష్కరించారు. డీఆర్వో పవన్‌కుమార్, డీఎస్పీ శ్రీకాంత్‌రెడ్డి, కరీంనగర్ రన్నర్స్, సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులుపాల్గొన్నారు. మారథాన్ కోసం అదనపు సమాచారం కోసం 72592 65758, 81436 58008 లో సంప్రదించాలని సూచించారు.

బతుకమ్మ చౌడు బాట బంద్

హుజూరాబాద్, జూలై 30: పట్టణంలోని ప్రజలకు బతుకమ్మ చౌడువైపు వెళ్లే దారుల్లో ఒకదారి బంద్ కావడం పట్టణంలో చర్చనీయాంశమైంది. బతుకమ్మ చౌడుకు వెళ్లడానికి రిలయన్స్ పెట్రోల్ బంక్ ఎదురుగా , బీఎస్ఆర్ గార్డెన్ నుంచి మరో దారి ఉంటుంది. అయితే బీఎస్ఆర్ గార్డెన్ దగ్గర మెయిన్ రోడ్డులో పాండ్రాల నాగరాజు తన సొంతభూమిలో నుంచి దారి ఉందని గతంలో అధికారులకు ఫిర్యాదు చేశాడు. అధికారులు పట్టించుకోకపోవడంతో నాగరాజు కోర్టుకు వెళ్లగా అట్టిదారి ఒకవేళ నక్కలో లేకుంటే తొలగించాలని అధికారులకు నోటీసులు కోర్టు జారీ చేసింది. దీంతో రెవెన్యూ అధికారులు సర్వే చేయగా దారిలో సగం నాగరాజు భూమిలో ఉందని తేలింది. దీంతో మంగళవారం రెవెన్యూ అధికారులు దగ్గరుండి అట్టిబాటను జేసీబీ సహాయంతో తొలగించారు. అ దారి తొలగింపుతో ప్రధానంగా బీఎస్ఆర్ గార్డెన్‌కు నష్టం జరగనున్నది.

సీలింగ్ ఫ్యాన్లు అందజేత

చొప్పదండి,జూలై30: మండలంలోని రుక్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ చొప్పదండి ఆధ్వర్యంలో రూ. 10వేల విలువైన ఆరు సీలింగ్ ఫ్యాన్లను దాత లయన్ జిల్లా 320జీ అడ్మినిస్ట్రేటర్ ఎమ్ఎల్ఎన్ రెడ్డి అందించారు. అలాగే పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో లయన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా 150 మందికి అన్నదానం చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం,ఎస్‌వీడీజీ మోర భద్రేశం, సెక్రటరీ రాజేశ్ పవార్, కోశాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

బియ్యం స్వాధీనం

గంగాధర, జూలై 30 : మండలంలోని మధురానగర్ పంచాయతీ పరిధిలోని పత్తికుంటపల్లిలోని ఓ ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు ఉషా, వేణుగోపాల్ తెలిపారు. బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన కడమంచి రమేశ్‌పై కేసు నమోదు చేశామన్నారు.

ఆర్‌అండ్‌బీ ఈఈకి వినతి

కరీంనగర్ రూరల్: జూలై 30: కరీంనగర్ తీగలగుట్టపల్లిలో ఆర్వోబీతో దెబ్బతిన్న రోడ్డును మరమ్మతు చేయాలని ఆర్‌అండ్‌బీ ఈఈకి తీగలగుట్టపల్లి కార్పొరేటర్ కాశెట్టి లావణ్యా శ్రీనివాస్ మంగళవారం వినతి పత్రం అందించారు. వెంటనే రిపేర్ చేయాలని కోరారు.

ఆర్థిక సహాయం

ఇల్లందకుంట జూలై 30: మండలంలోని మల్యాలకు గ్రామానికి చెందిన ఇనుగాల రామస్వామి ఇటీవల అనార్యోగంతో మృతి చెందాడు. చిన్న నాటి స్నేహితులందరూ కలిసి రూ.50వేలను మృతుని భార్య స్వప్నకు అందజేశారు.

ఆహారం పంపిణీ

విద్యానగర్, జూలై 30: లయన్ ఘట్టమనేని బాబురావు ఇంటర్నేషనల్ డైరెక్టర్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ప్రభుత్వ దవాఖాన మాతా శిశు ప్రాంగణంలో 200 పైగా అవసరార్థులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. లయన్ హన్మండ్ల రాజిరెడ్డి, ఎంసీసీ లయన్ సింహరాజు, కోదండరాములు, మోర బద్రేశం,నడిపెల్లి ప్రసాదరావు, రావికంటి కృష్ణ కిషోర్, మీల్స్ ఆన్ వీల్స్ చీఫ్ కోఆర్డినేటర్ చింతల కిషన్, అరికొంత రవీందర్‌రెడ్డి, బద్దం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'చలోఢిల్లీ' పోస్టర్ ఆవిష్కరణ

చొప్పదండి,జూలై30: జాతీయ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో చొప్పదండిలో హలో బీసీ చలో ఢిల్లీ పోస్టర్‌ను ఆవిష్కరించారు . ఆగస్టు 5, 6, 7 తేదీల్లో చేపట్టనున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీసీ కుల సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థులు, బీసీ సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీసీ యువజన సంఘంనగరాధ్యక్షుడు అనుమాసా నితిన్, జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాటా వేణుగోపాల్, నిట్టు శ్రీనివాస్,అమరగొండ శ్రీనివాస్, రమ తదితరులు పాల్గొన్నారు.

హలో మాల..చలో ఢిల్లీ..

తిమ్మాపూర్, జూలై 30: జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఆగస్టు 7 నుంచి మూడు రోజుల పాటూ ఢిల్లీలో నిర్వహించనున్న 'హలో మాల.. చలో డిల్లీ' కార్యక్రమ పోస్టర్‌ను మండలంలోని మన్నెంపల్లిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఇందులో నాయకులు వెన్న రాజు, ఎలుక దేవయ్య, ముద్దమల్ల లక్ష్మీ, స్వరూప, బూడిద రమేశ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల బ్రోచర్..

కొత్తపల్లి, జూలై 30 : జిల్లా కేంద్రంలోని రాజశ్రీ గార్డెన్స్‌లో ఆగస్టు 4న జిఆర్ ఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గౌరు నారాయణరెడ్డి మెమోరియల్ జాతీయ కరాటే పోటీల బ్రోచర్‌ను కరీంనగర్ జిల్లా పాలనాధికారి పమేల సత్పతి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. పోటీల నిర్వాహకులు గౌరు రాజిరెడ్డి, అకాడమీ క్రీడాకారులు గాజుల దీప్తి, డీ మాలతి, ఎం భవాని పాల్గొన్నారు.

ఎస్ఐల బదిలీ

రామ్‌నగర్ జులై 30: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో 8 మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ సీపీ అభిషేక్ మొ హంతి ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ వన్‌టౌన్ ఎస్ఐ రవి కేశపట్నానికి, అక్కడ పనిచేస్తున్న లక్ష్మిరెడ్డిని టాస్క్‌ఫోర్స్ కు, కరీంనగర్ రూరల్‌లో పనిచేస్తున్న వెంకట రాజం కరీంనగర్ వన్‌టౌన్ కు, స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న లక్ష్మిరెడ్డి కరీంనగర్ రూరల్‌కు, పోలీస్ కంట్రోల్ రూమ్‌లో ఉన్న అన్వర్ సీటీసీకీ, సీటీసీలో పనిచేస్తున్న శ్రీనివాసరావు కరీంనగర్ త్రీ టౌన్‌కు, వెయిటింగ్ లో ఉన్న భాస్కర్‌రెడ్డి పీసీఆర్‌కు, నాగరాజు సీపీఎస్ కు బదిలీ అయ్యారు.

ఆత్మీయ సన్మానం

కొత్తపల్లి, జూలై 30: జాతీయ హాకీ పోటీలకు ఎంపికైన సీతారాంపూర్‌కు చెందిన తమ్మిశెట్టి శాంక్‌ను జస్టిస్ కు మారయ్య కాలేజీ అడ్వకేట్స్ మిత్ర బృందం మంగళవారం సత్కరించారు.

కాపాడి..కౌన్సెలింగ్ ఇచ్చి

రాంనగర్, జూలై 30 : ఎల్ఎండీలో దూకి ఆత్మహత్యకు పాల్పడబోయిన అశోక్ నగర్‌కు చెందిన మా దూరి రవీందర్‌ను సోమవారం అర్ధరాత్రి డ్యాం కట్టపై గస్తీలో ఉన్న లేక్ అవుట్ పోస్టు పోలీసులు కానిస్టేబుల్ సారయ్య, ఎస్ఐ అర్షం సురేశ్ కాపాడినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు తెలుసుకొని అతడిని వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.


రైతు కుటుంబానికి రుణమాఫీ చెక్కును అందిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు

18,510 మంది రైతులకు రుణమాఫీ

కరీంనగర్, జూలై 30 (నమస్తే తెలంగాణ) : రెండో విడతలో కరీంనగర్ జిల్లాకు చెందిన 18,510 మంది రైతులకు సంబంధించి రూ. 173.33 కోట్ల రుణమాఫీ జరిగింది. మంగళవారం హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. కలెక్టర్ పమేలా సత్పతి, అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఏవో బత్తుల శ్రీనివాస్, ఎల్‌డీఎం ఆంజనేయులు, కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణరావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఇప్పటి వరకు మొదటి విడతలో రూ. లక్ష, రెండో విడతలో రూ. 1.50 లక్షల వరకు రుణాలు మాఫీ చేశామని, వచ్చే నెలలో రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం: కలెక్టర్

రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నదని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రుణమాఫీ సందర్భంగా కలెక్టర్ అధికారులు, రైతులతో కలెక్టరేట్‌లో ని కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రెండో విడుతలో 18,510 మందికి రూ. 173.33 కోట్లు రుణమాఫీ జరిగిందని అన్నారు. లబ్ధి పొందిన రైతులు తిరిగి బ్యాంకుల్లో రుణాలు తీసుకుని వ్యవసాయానికి ఉపయోగించుకోవాలని కో రారు. అనంతరం పలువురు రైతులకు కలెక్టర్, అధికారులు రుణమాఫీకి సంబంధిన చెక్కులను పంపిణీ చేశారు.

డ్రైవర్లు దురలవాట్లకు దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న ఏసీపీ నరేందర్

తెలంగాణచౌక్,జూలై 30: దేశంలోని రవాణ సంస్థల్లో ప్రమాదరహిత సంస్థగా ఆర్టీసీ కి ఉన్న గుర్తింపును నిలబెట్టుకోవాలని నగర అసిస్టెంట్ పోలీసు కమిషనర్ నరేందర్ అధికారులు, సిబ్బందికి సూచించారు. కరీంనగర్ డిపో –2లో మంగళవారం నిర్వహించిన ప్రమాద రహిత వారోత్సవాల ముంగిపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రయాణ సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యపానం. ధూమపానం లాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. ఆర్ఎం సుచరిత మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రతి ఉద్యోగికి అంకిత భావంతో పని చేయాలన్నారు. ప్రయాణికులతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలన్నారు. మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా బస్సులను నడుపుతున్నామని తెలిపారు. అనంతరం అత్యధిక కాలం ప్రయాణ రహిత సర్వీసు అందించిన డ్రైవర్లను శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందించారు. కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కరీముల్లాఖాన్, డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి, డీఎం విజయమాధురి, పర్సనల్ మేనేజర్ చంద్రయ్య, అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఏటీఎం సురేశ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి కింద 6.5 కోట్ల మంది ప్రయాణం

తెలంగాణచౌక్,జూలై 30: మహాలక్ష్మి పథకం కింద కల్పించిన ఉచిత ప్రయాణంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జూలై నెల వరకు 6.35 కోట్ల మంది ప్రయాణించారని ఆర్ఎం సుచరిత పేర్కొన్నారు. వీరి ద్వారా రూ.230.72 కోట్ల ఆదాయం సమాకురిందన్నారు. పథకానికి ముందు ఆక్యుపెన్సీ రేషియా 68.13 ఉండేదని, అమలు తర్వాత 85.33కు పెరిగిందన్నారు. మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ రీజయన్‌లో ప్రతి రోజు 2.21 లక్షల మంది ప్రయాణించే వారని మహాలక్ష్మి పథకం ప్రారంభించిన ప్రతి రోజు 4.15 లక్షల మంది ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా సిబ్బంది సమన్వయంతో మెరుగైన సేవలను అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా అధిక సంఖ్యలో ప్రయాణించే హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, మంచిర్యాల పాయింట్ల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించామన్నారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులను కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. త్వరలోనే కొత్త బస్సులు వస్తాయన్నారు.

తనయుడి విగ్రహానికి తల్లి నివాళి

రామడుగు, జులై 30: గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలన్న ఆశయంతో సర్పంచ్‌గా అహర్నిశలు కృషిచేసి, ఎంతో ఎత్తుకు ఎదగాల్సిన కొడుకు కళ్లముందే కన్నుమూశారు. కొడుకు స్మత్యార్థం ఏర్పాటు చేసిన విగ్రహానికి తల్లి పూలమాల వేసి నివాళులు అర్పించింది. రామడుగు మండలంలో కొత్తగా ఏర్పాటైన పందికుంటపల్లి గ్రామ పంచాయతీకి మొదటి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కటుకం రవీందర్ 2019లో కరోనాతో మృతి చెందాడు. నాటి మంత్రి కేటీఆర్ సహకారంతో అనేక అభివృద్ధి సనులు చేసిన రవీందర్ గ్రామస్తుల అభిమానాన్ని పొందారు. గ్రామానికి చెందిన యువకులంతా కలిసి రవీందర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, మంగళవారం రవీందర్ జయంతి సందర్భంగా ఆయన తల్లి మల్లవ్వ పూలమాల వేసి నివాళులు అర్పించడం స్థానికులకు కన్నీళ్లు తెప్పించాయి.

కొడుకు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న తల్లి

అక్షయ చదువుకు భరోసా

అక్షయను కస్తూర్బాలో చేర్పిస్తున్న అధికారులు

గంగాధర, జూలై 30 : కేంద్ర మంత్రి బండి సంజయ్ రెండు రోజుల క్రితం గంగాధర మండలం చెర్లపల్లి(ఆర్)లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా మార్గం మధ్యలో వరినాటు వేస్తున్న బాలిక బోళ్ల అక్షయతో మాట్లాడారు. 10వ తరగతి వరకు చదివిన అక్షయ